APTEL/2023/88044
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 46 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, సెప్టెంబర్ 4, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోడీ

వచ్చే వారం నుంచి ప్రచారం చేపడతారన్న పార్టీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్) :**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే వారం జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. మూడు ఎన్నికల ర్యాలీల్లో ప్రధాని పాల్గొంటారని, జమ్మూ ప్రాంతంలో రెండు చోట్ల, కశ్మీర్‌లో ఒక చోట బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రధాని ప్రచారం సాగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. 370వ అధికరణ రద్దు, అనంతరం జరిగిన అభివృద్ధి, జమ్మూకశ్మీర్‌లో తొలిసారి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సీట్ల కోటా కల్పించడం వంటి అంశాలే ప్రచారాస్త్రాలుగా ప్రధాని పర్యటన ఉంటుందని తెలుస్తోంది. డీలిమిటేషన్ తర్వాత 43 అసెంబ్లీ స్థానాలైన జమ్మూలో కనీసం 35 సీట్లు గెలుచుకుని, కశ్మీర్‌లో తగినన్ని సీట్లు దక్కించుకోవడం ద్వారా ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించాలని బీజేపీ పట్టుదలగా ఉంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు విడతలుగా సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన పోలింగ్ జరుగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# బురదలోనే తిరుగుతూ.. జెసిబిపై చంద్రబాబు







5

## ప్రజలను ఓదారుస్తూ... సహాయక చర్యల పర్యవేక్షణ

నాలుగున్నర గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు విస్తృతంగా పర్యటిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు జేసీబీల ద్వారా బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. భవానీపురం నుంచి సితార సెంటర్, కబేళా సెంటర్, జక్కంపూడి, వాంబే కాలనీ, అంబాపురం, కండ్రిక, నున్నా ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. వరద బాధిత ప్రాంతాల్లో అందుతున్న సాయాన్ని పర్యవేక్షించి, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. దాదాపు 22 కి.మీ మేర జేసీబీపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణించారు. కష్టాల్లో ఉన్నవారిని వదిలేయలేదు.. నేనున్నానంటూ సిఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. వరదైనా.. బురదైనా తడపడలేదు. తన ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించి పోయారు. అమరావతి, (పీపుల్స్ మోటివేషన్)



## హత్యచారాలకు ఇక మరణశిక్ష

అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లుకు బెంగాల్ ఆమోదం
ఇదో చారిత్రక బిల్లు అని అభివర్ణించిన సిఎం మమత



2

## ఇంతటి విపత్తు మునుపు చూడలేదు

ఆహారపంపిణీ చేసిన చినజీయర్ స్వామి

**విజయవాడ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**



విజయవాడ నగరానికి ఇంతటి ప్రకృతి విపత్తు ఎప్పుడూ రాలేదని త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో ఏపీ ప్రభుత్వం అద్భుత కృషి చేస్తోందన్నారు. భవానీపురంలో వరద బాధితులకు ఆయన ఆహారం పంపిణీ చేశారు. ప్రజలు నిర్మాణం చేసుకునే నివాసాలు నది, కాలువలు ప్రవహించే మార్గాలకు అడ్డుగా ఉంటే ఇలాంటిదే జరుగుతుందన్నారు. వరద వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఓదార్పు ఇస్తే వారి మనసు శాంతి పడుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు రాకుండా ఉండాలంటే.. నీరు వెళ్లే మార్గాలను మూసివేసి నిర్మాణాలు చేపట్టే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు.

## క్షేత్రస్థాయిలో లేకున్నా నిరంతర సమీక్ష

వరదబాధితులను ఆదుకునేలా కార్యాచరణ
వైసిపి విమర్శలను తిప్పికొట్టిన డిప్యూటి సిఎం పవన్

**అమరావతి,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

వరద బాధితులను కనీసం పరామర్శించలేదని వస్తున్న ఆరోపణలు, విమర్శలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆ ఆరోపణలకు వివరణ ఇచ్చారు. కొందరు కావాలని చేస్తున్న ప్రచారం తప్పు.. ఇందులో అర్థం లేదన్నారు. తాను భౌతికంగా వరద ప్రాంతాల్లో పర్యటించకపోయినా.. అన్ని సహాయక కార్యక్రమాలను మానిటరింగ్ చేశానని చెప్పారు. ఆయా శాఖల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశానన్నారు. ఇదే అంశంపై మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన



- మిగతా 2లో..

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# హత్యాచారాలకు ఇక మరణశిక్ష

**అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లుకు బెంగాల్ ఆమోదం**

**ఇదో చారిత్రక బిల్లు అని అభివర్ణించిన సిఎం మమత**

**కోల్‌కతా,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్) :**

పశ్చిమ బెంగాల్ లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిద్దిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేనూ ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది..? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు.. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఈ బిల్లును హడావుడిగా తీసుకురావడాన్ని ప్రశ్నించిన భాజపా.. కొన్ని సవరణలు సూచించింది. అయితే వాటికి ఆమోదం లభించలేదు. దానిపై భాజపా నిరసన వ్యక్తం చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. అలాగే మమత తన ప్రసంగంలో మోదీ, అమిత్ షా పేర్లను ప్రస్తావించడంపైనా అభ్యంతరం వ్యక్తమైంది. ఇదిలా ఉంటే.. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దర్యాప్తులో సీబీఐ వేగం పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను అరెస్టు చేసింది. ఆసుపత్రి ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలకు సంబంధించి ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ కేసులో ఇంతకు ముందు పోలీస్ పౌర వాలంటీర్ సంజయ్ రాయ్‌ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# యూపి బహరాయిచ్‌ను వణికిస్తున్న తోడేళ్లు

**కనిపిస్తే కాల్చేయాలని సిఎం యోగి ఆదేశం**

**లక్నో,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వీటిని పట్టుకోవడం కోసం అధికారులు 'ఆపరేషన్ భేడియా' చేపట్టినా.. దాడులు మాత్రం ఆగట్లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కన్పిస్తే కాల్చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ అధికారులు.. 'ఆపరేషన్ భేడియా'లో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని పట్టుకున్నారు. మిగతా రెండింటిని బంధించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా అవి మాత్రం చిక్కట్లేదు. మరోవైపు.. తోడేళ్ల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం రాత్రి కూడా ఓ ఐదేళ్ల పాపపై దాడి చేసి గాయపర్చింది. ఇప్పటి వరకు తోడేళ్ల దాడుల్లో 10 మంది మరణించగా.. దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో తొమ్మిది మంది చిన్నారులే కావడం గమనార్హం. ఈ క్రమంలోనే తాజాగా సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో 'అపరేషన్ భేడియా'పై అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. తోడేళ్లు (చినీలెIబ) ఎప్పటికప్పుడు తమ స్థావరాలను మార్చుతుండటంతో పట్టుకోవడం సవాల్‌గా మారుతోందని వివరించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. తోడేళ్లను పట్టుకోవడం అసాధ్యమైన తరుణంలో వాటిని కాల్చేయాలని ఆదేశించారు. అయితే, అది చివరి అవకాశంగా మాత్రమే పరిగణించాలని పేర్కొన్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా బహరాయిచ్ జిల్లా కలెక్టర్ రాణి మాట్లాడుతూ..ప్రతి నాలుగైదు రోజులకొక సారి తోడేళ్లు కొత్త గ్రామంపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటి దాడులను అంచనా వేయడం సవాలుగా మారుతోంది. పరిస్థితిపై ఇప్పటికే ప్రజలకు సమాచారమిచ్చాం. రాత్రివేళల్లో తలుపులన్నీ మూసివేసి ఇంట్లోనే నిద్రపోవాలని సూచించాం. డ్రోన్లతో తోడేళ్ల కదలికలను తెలుసుకుంటున్నాం అని వివరించారు. ఈ జీవాలను పట్టుకునేందుకు అధికారులు వినూత్న ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. రంగురంగుల బొమ్మలకు చిన్నారుల దుస్తులు వేసి.. వాటిని పిల్లల మూత్రంతో తడిపి తోడేళ్లు ఉండే గుహలు, నదీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. మనిషి వాసనలా భ్రమింపజేసి వాటిని ఉచ్చులోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారు.

# సతి పదవి... పతి పెత్తనం

**పదవి మాత్రమే ఆమెది.. పనులు చక్కబెట్టేది పెనిమిటే..**

**స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ వరకూ ఇదే ఒరవడి.**

**పిఠాపురం, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళలకు రిజర్వేషన్‌లు కేటాయించినా.. రాజకీయంగా అవకాశం కల్పించినా.. కొందరు భర్తచాటు భార్యగానే ఉండి పోతున్నారు. ప్రజాప్రతినిధులుగా కొందరు మహిళలు ఎంతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పదవులకు వన్నె తెచ్చారు.హౌకానీ చాలా మందిహౌమహిళా ప్రజాప్రతినిధులు తమ పెనిమిటి పెత్తనానికి తల ఊపు తున్నారు. సొంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. రాజకీయ అనుభవం లేని, చదువు రాని మహిళా ప్రతినిధులుహౌ హౌపెనిమిటి చెప్పిన చోట సంతకం చేయడం తప్ప ఇంకేమీ చేయలేకపోతున్నారు. పదవి మాత్రమే ఆమెది.. పనులు చక్కబెట్టేది పెనిమిటే.. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ వరకూ దాదాపు ఎక్కడైనా ఇదే ఒరవడి. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై దేశమంతటా చర్చ సాగుతున్న నేపథ్యంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయనుకుంటే భర్తలు నీడలా వెంటాడుతున్నారు. వార్డ్ మెంబర్ నుండి ఎంపీ వరకు అధికారిక సమావేశాలు, సమీక్షలు అన్నింటికీ కుటుంబ సభ్యులు, భర్తలే ముందుంటున్నారు. భర్త చాటు భార్యగానే ఆమెకు స్థానం అధికారులే గుర్తుపట్టలేని పరిస్థితి. అధికారిక కార్యక్రమాలకు భర్తలకు అనుమతి లేదని ఆదేశాలు జారీ చేసినా అవి ఆచరణకు నోచుకోవడం లేదు.ఏ ప్రభుత్వ కార్యక్రమాలు జరిగిన భర్త కనుసన్నల్లోనే కార్యక్రమాలు సాగుతుండటం పట్ల పలువురు మహిళా నేతలు మండిపడుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మహిళలు ప్రచారం కోసం తిరుగుతారని గెలుపొందిన తర్వాత బయటికి రాని పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. మనదేశంలో కొన్ని వందల మంది మహిళలు ఉన్నత శిఖరాల్లో పదవుల ఆచరించి ఉన్నప్పటికీ గ్రామాల్లో మాత్రం ఆచరణకు నోచుకోలేని మహిళలుగానే ఉండిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను మహిళలకు దక్కే విధంగా ఆచరణ చేయాలని ఆశిద్దాం!!!.



# క్షేత్రస్థాయిలో లేకున్నా నిరంతర సమీక్ష

మొదటి పేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి పవన్.. తనపై వస్తున్న ఆరోపణలు, విమర్శలను ఖండించారు. 'నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం అయ్యింది. ఉమ్మడి కృష్ణా జిల్లా మరింతగా ఎఫెక్ట్ అయ్యింది. ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఇలాంటి ఉపద్రవం ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎవ్వరూ ఊహించని విధంగా తెలంగాణ నుంచి వర్షాల వరద నీరు వచ్చింది. గత ప్రభుత్వం వారు ఏమీ చేయలేకపోయారు. అందువల్లే ఈ పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో ఫ్లడ్ కెనాల్స్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. బుడమేరు వాగును గత ప్రభుత్వం విస్మరించింది. అన్నమయ్య ప్రాజెక్ట్ పరిస్థితి చూశాం. చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. విజయవాడపై ప్రత్యేక కోణంలో దృష్టి పెట్టాలి. ఇది ప్రకృతి విపత్తు. రూ. 80 కోట్లు జిల్లాలకు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. ఇలాంటి విపత్తులు రాకుండా ప్రతి సిటీకి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని పవన్ చెప్పారు. 'సహాయ పునరావాస కార్యక్రమాల కోసం 262 పంచాయతి రాజ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. 1 లక్షా 72 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నది. 17,645 హెక్టార్లలో ఉద్యానవన పంటలు నష్టపోయాయి. 2,851 కిలో మీటర్లు ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నాయి. వరద తగ్గుముఖం పట్టింది. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బుధవారం నాటికి 5 లక్షల క్యూసెక్కులు వరద నీరు వచ్చే అవకాశం వుంది. అతి తక్కువ సమయంలో ఎఫెక్టీవ్‌గా పని చేశాం. మూడు పార్టీల వ్యక్తులు కలిసి సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలి. నా వంతుగా కోటి రూపాయలు సీఎం సహాయ నిధికి ఉడుతలా సాయంగా ఇస్తున్నాను. రాష్ట్ర హితవు కోరే ప్రతి వ్యక్తి ఇలాంటి సమయంలో సహాయ పడాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలుగకూడదనే నేను వరద ప్రాతాలలో పర్యటించలేదు. మా శాఖలు పని చేస్తున్నాయి. వరద బాదితులకు నేను ఎక్కడి నుంచి అయినా ధైర్యం చెప్పవచ్చు. అధికారుల సూచనల మేరకే నేను అక్కడికి వెళ్లలేదు. రెస్క్యూ ఆపరేషన్స్ జరుగుతున్నప్పుడు నేను అక్కడికి వెళితే పరిస్థితి మరోలా ఉంటుందని భావించి.. వరద ప్రాంతాలకు వెళ్లలేదు. వైసీపీ చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కావాలని చేస్తున్న విమర్శలు తప్ప వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదు.' అని పవన్ క్లారిటీ ఇచ్చారు. మరోవైపు విమర్శలపై జనసేన పార్టీ మంగళవారం స్పందించింది. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకున్న వరద పరిస్థితులతోపాటు సహాయక చర్యలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపింది. అందులోభాగంగా పంచాయతీరాజ్ శాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతోపాటు గ్రామీణ నీటిసరఫరా శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది.అలాగే క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టంపై నివేదికలను ఆయన పరిశీలిస్తున్నారని చెప్పింది. ఆ క్రమంలో యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆ యా శాఖల ఉన్నతాధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని జనసేన పార్టీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన వివరాలను జనసేన పార్టీ ట్విట్టర్ వేదికగా వివరించింది.




# కరకట్టల మరమ్మత్తుల్లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**విజయవాడ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

కృష్ణానది కరకట్టలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో ఇప్పుడు విప్కతర పరిస్థితులు తలెత్తాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆరోపించారు. ప్రతి ఒక్కరూ నిద్రాహారాలు మాని గండ్లు పూడ్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వైకాపా హయాంలో వరదలు వచ్చిన ప్రతిసారీ తాము కృష్ణానది, సముద్రపు కరకట్టల బలోపేతం ఆవశ్యకత గుర్తు చేసినా.. కనీసం వర్షపు నీటి గండ్లు కూడా పూడ్చలేదన్నారు. ఏడాది క్రితం తాము నిర్వహించిన 'దివిసీమ రైతు పోరుబాట' ద్వారా గత ప్రభుత్వం దృష్టికి తెచ్చిన డిమాండ్లపై కనీస దృష్టి పెట్టినా ఇంతటి ఆందోళనకర పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఔట్ ఫాల్ స్లూయిజ్‌ల నిర్వహణ చేయకపోవడంతో వాటి నుంచి లీకేజీలను అడ్డుకునేందుకు ప్రతి చోటా అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం కొంత తగ్గినప్పటికీ.. దివి సీమలో మాత్రం కొనసాగు తూనే ఉంది. వరదలు మిగిల్చిన నష్టం అపారమని అవనిగడ్డ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని కోరారు. వాణిజ్య పంటలు చేతికి రాకముందే నీటిపాలయ్యాయన్నారు. ఆక్వా రంగం కూడా పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాలలో వాణిజ్య పంటలైన అరటి, కంద, పసుపు, మొక్కజొన్న తదితర పంటల ముంపుతో పూర్తిస్థాయిలో నష్టపోయామన్నారు. మరోవైపు అవనిగడ్డ నియోజకవర్గంలో 10 పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. కరకట్టపై పరిస్థితులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుమారుడు వెంకట్‌రామ్ పర్యవేక్షిస్తున్నారు. దివిసీమలో సుమారు 10 చోట్ల వరకు కరకట్టపైకి వరద నీరు రావడంతో ఇసుక బస్తాలు వేసి అధికారులు, స్థానిక యువకులు కరకట్టను కాపాడుకుంటున్నారు.

# హర్యానా అసెంబ్లీ ఎన్నికలపై కసరత్తు

**పొత్తులపై కాంగ్రెస్‌తో చర్చించనున్న ఆప్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు కలిసి ఈ ఎన్నికల్లో వెళ్లేందుకు సమాయత్తమయ్యాయి. అందులోభాగంగా ఆ యా పార్టీల అగ్రనేతలు కేసీ వేణుగోపాల్, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా బుధవారం ఉదయం కానీ భేటీ కానున్నారని సమాచారం. ఈ భేటీ ద్వారా ఎన్నికల్లో పోటీపై ఈ రెండు పార్టీలు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 20 స్థానాలు తమకు కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ కొంత డైలమాలో పడినట్లు ఓ చర్చ సైతం సాగుతుంది. అదీకాక హరియాణాలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది. ఆ క్రమంలో మరికొన్ని పార్టీలతో కలిసి ఈ ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది.ఇందులో భాగంగా సమాజవాదీ పార్టీతో సైతం పొత్తు పెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేపట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఆ పార్టీకి సైతం సీట్లు కేటాయించ వలసి ఉంది. అలాంటి వేళ 20 సీట్లు ఆప్‌కు కేటాయిస్తే.. అనంతరం చోటు చేసుకునే పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీల పొత్తు అంశం ఒక కొలిక్కి వచ్చే అవకాశముంది. అదీకాక ఇండియా కూటమిలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, సమాజవాదీ తదితర పార్టీలు భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. అలాంటి వేళ.. సీట్ల అంశం ఒక కొలిక్కి వచ్చే అవకాశముంది. ఇక 90 అసెంబ్లీ స్థానాలున్న హరియాణా అసెంబ్లీకి అక్టోబర్ 5వ తేదీన... అంటే ఒక దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హరియాణాలో ఆప్, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి. మొత్తం 10 లోక్‌సభ స్థానాల్లో 9:1 నిష్పత్తిలో కాంగ్రెస్, ఆప్‌లు అభ్యర్థులను బరిలో దింపాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అయిదు సీట్లు కైవసం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేసిన కురుక్షేత్ర లోక్ సభ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా నవీన్ జిందాల్ బరిలో నిలిచి గెలిచిన విషయం విధితమే.

# చెన్నూరు వద్ద పెన్నా నదిలో భారీగా నీటి ప్రవాహం





**30 వేల క్యూసెక్కులు సోమశిల జలశంలోకి పరుగులు**

**చెన్నూరు, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీశైలానికి భారీగా వరద రావడంతో పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి నంద్యాల సమీపంలో కుందూ నదిలోకి నీటిని మళ్లించడంతో కుందూ నది నుంచి వస్తున్న వరద నీరు పెన్నా నదిలోకి చేరుతున్నది. మంగళవారం ఉదయం చెన్నూరు వద్ద పెన్నా నదిలో 30, వేల క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తూ సోమశిల జలాశయంలోకి పరుగులు పెడుతున్నది. నంద్యాల జిల్లా కడప జిల్లా మోస్తరు భారీ వర్షాలు కురవడంతో వంకలు వాగులు నుంచి వస్తున్న వర్షం నీరు కూడా కుందూ నది ద్వారా పెన్నా నదిలోకి చేరుకుంటుంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి పెన్నా నదిలో నేటి ప్రవాహం తగ్గుముఖం పడుతుంది. చెన్నూరు పెన్నా నదిలో చెన్నూరు కు చెందిన సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. అలాగే వల్లూరు మండలం ఆదినిమ్మాయిపల్లి వద్ద పెన్నా నదిపై నిర్మించిన ఆనకట్ట సమీపంలో కేసి కెనాల్ అధికారులు పెన్నా నదిలో ప్రవహిస్తున్న నీటిని అంచనా వేస్తున్నారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో పెన్నా నదిలోకి ఎవరు దిగకుండా చెన్నూరు మండల తాసిల్దార్ వీఆర్వో వీఆర్ఏలకు ఆదేశాల జారీ చేశారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి..



కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.

ఆన్‌లైన్ గేములు .... పెద్దస్కాం.

రిఫరల్ లిక్‌తో జాయిన్ అయితే కమిషన్ కూడా ఇస్తామంటారు.

ఫైన్ కట్టాలని చెప్పి మీ డబ్బు దోచేస్తారు... నమ్మకండి.

టెలిగ్రామ్, వాట్సాప్, వంటి సోషల్ మిడియా గ్రూపులలో జాయిన్ చేసి ... మోసపూరిత స్క్రీన్ షాట్స్ పెట్టి మాయ మాటలు చెబుతారు.

మీకు వేసిన డబ్బులు మరొకరిని మోసం చేసినవి కావచ్చు.

వారి ఫిర్యాదు తో మీ బ్యాంకు అకౌంట్ బ్లాక్ అవుతుంది.

సైబర్ నేరాల బారిన పడితే బాధిత ప్రజలు వెంటనే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించండి.

నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయండి.

## సిఏంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు/వనపర్తి, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్): -**

పెబ్బేరు మండల పరిధిలో సూగురు గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి ఆదేశానుసారం తొ గ్రామంలోని లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో అందజేశారు. ఘనముని లక్ష్మి,కురుమన్న,కటికే నవీన,గొల్ల చిన్నమ్మ,నందీశ్వర్,గొల్ల చంద్రమౌళికు ,చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే కార్యకర్తలతో చెక్కులు పంపిణీ చేయించడం పట్ల కార్యకర్తలు సంతోషం వ్యక్తపరుస్తూ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు రామ లక్ష్మణ్,మండగిరి రాముడు, మన్యం,మేకల ఉషన్, నరసింహ, తొట్టి రాజు, కురుమూర్తి, శ్రీనివాసులు, ఎల్ల స్వామి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ /వనపర్తి, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబలాపూర్ గ్రామానికి చెందిన మాదిగ బాలస్వామి నిన్న అనారోగ్యంతో ఉదయం మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో కంబలాపూర్ గ్రామ కాంగ్రెస్ కన్వీనర్, మల్లేష్ యాదవ్ , మాజీ సర్పంచ్ నాగయ్య, గార్ల చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు మాజీ ఉపసర్పంచ్ బోయ కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు మేకల రాముడు, కూతల లక్ష్మయ్య, బుడ్డయ్య, బక్కయ్య, తెలుగు రాజు, మౌలాలి, శ్యామ్, తెలుగు రాజు, కాశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర- కర్నాటక సరిహద్దు క్షేత్రగుడి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఐజీ కోయ ప్రవీణ్









**ఆలూరు/కర్నూలు, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కర్నూలు జిల్లా పోలీసు స్టేషన్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కర్నాటక నుంచి ఆలూరు హొలగుంద ,హాలహర్వి మండలాల సరిహద్దు ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం,గంజాయి, తదితర మత్తు ప్రధార్థాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేసినారు. ఆలూరు పోలీసు స్టేషన్ లో పలు కేసుల రికార్డుల పరిశీలించి వివిధ కేసుల్లో పోలీస్ స్టేషన్ కు వచ్చేవారికి చట్టం ప్రకారం పోలీసులు న్యాయం చేయించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

## బుడమేరు గండ్లను పరిశీలించిన మంత్రి

విజయవాడ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్): బుడమేరుకు గండ్లు పూడ్చే పనులను అధికారులతో కలసి ట్రాక్టర్‌పై వెళ్లి మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఫ్లడ్ లైట్లు పెట్టుకుని పనులు చేస్తున్నామని మంత్రి తెలిపారు. బ్రిడ్జి అప్రోచ్, రోడ్డు పనులు పూర్తి చేసుకుని మొదటి గండిని ఈరాత్రికి పూడ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మిగిలిన గండ్లు కూడా మరో మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. జగన్ పాలనా పాపమే సింగ్ నగర్ ముంపు అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు. గత టీడీపీ ప్రభుత్వం బుడమేరును 5 వేల క్యూసెక్కుల నుంచి 35 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరణకు పనులు చేపట్టిందని, లైనింగ్ పనులకు టెండర్లు పిలిచిందని మంత్రి నిమ్మల గుర్తుచేశారు. మూడు ఏజెన్సీలకు పనులు అప్పగించి 2019 నాటికే 85 శాతం పనులు పూర్తి చేసిందని తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో బుడమేరు 35 వేల క్యూసెక్కుల సామర్థ్యపు విస్తరణకు సంబంధించిన పనులు చేయలేదన్నారు. మిగిలిన 15 శాతం పనులు పూర్తి చేసి ఉంటే గండ్లు పడేది కాదని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం ,అమరావతిలను విధ్వంసం చేసినట్లే బుడమేరును జగన్ విధ్వంసం చేశారని ఆరోపణలు చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 36 మంది చనిపోతే ,కనీసం పరామర్శించకుండా జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో పడుకున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## తల్లి పేరుతో ఒక మొక్క - జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి






**చెన్నూరు, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ వైస్ ఛాన్సర్ జి. విశ్వనాధ కుమార్ అన్నారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్ యూనివర్శిటీ మరియు సమరిటన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కడప స్థానిక అలంకానిపల్లి సమీపంలో ఉన్న యూనివర్శిటీ ఆవరణంలో నిర్వహిస్తున్నటువంటి అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రస్తుతం పెరుగుతున్నటువంటి కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కనీసం అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఈ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఈ సెప్టెంబర్ నెలలో 500 పైగా మొక్కలు నాటబోతున్నామని యూనివర్సిటీ రిజిస్టర్ ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ పూర్వం వన సంపద ఎంతో వైభవంగా ఉండేదని అది ప్రస్తుత కాల కాలుష్యం వలన అతలాకుతలమవుతుంధి కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించి పర్యావరణ పరిరక్షణకై నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. రమాదేవి, వరలక్ష్మి, స్టెప్ ఆఫీస్ స్టాఫ్ అబ్బాస్, నాగయ్య, సంస్థ సభ్యులు సిరి, కార్తిక్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర బాబు పర్యటన

**ఆదిలాబాద్,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉధృతిని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర సహకారంతో పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## విద్యార్థిని, విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు ఉచితంగా అందజేస్తున్న జన సైనికులు

**ఆలూరు, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**





విద్యార్థిని, విద్యార్థులు ఉన్నతగా చదివి పాఠశాలకు,గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్,ప్రధాన ఉపాధ్యాయురాలు రాజమ్మ సంయుక్తంగా తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు జన సైనికుల ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి 25000 వేలు విలువచేసే ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని, విద్యార్థిని విద్యార్థులలో కూడా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆశించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చత్రపతి, శ్రీనివాసులు, వీరేష్, రాముడు, ఈరన్న, పరమేష్, మల్లికార్జున, శేఖర్, ,మునీర్, జగదీష్, ఉపాధ్యాయురాలు గౌతమి, మౌనిక, దానమ్మ, గీత, రఘు రెడ్డి, తేజ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్లను దొంగలిస్తున్న ముఠా అరెస్ట్

**డి.ఎస్.పి శ్రీనివాసులు**



**డోన్, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి తీగలను దొంగలిస్తూ రైతులకు ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగిస్తూ దాదాపుగా 50 కి పైగా కేసులలో ముద్దాయిలుగా ఉంటూ ఎవరికీ దొరకని దొంగలను అరెస్టు చేసినట్లు డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు మీడియా ద్వారా తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారంహా కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లాలలో 50కి పైగా ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి తీగలను దొంగలిస్తూ ప్రభుత్వానికి రైతులకు అపార నష్టం కలిగిస్తున్న ముద్దాయిలపై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదులపై నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా సింగ్ ఆదేశాల మేరకు డోన్ టౌన్ సిఐ ఇంతియాజ్ భాష,ఎస్సై శరత్ కుమార్ రెడ్డి అర్బన్ పోలీసులు చాకచక్యంతో డోన్ హైవే,రుద్రాక్ష గుట్ట,రైతుల పొలాలలో ప్రత్యేక నిగా ఉంచి ఈరోజు రుద్రాక్ష గుట్ట దగ్గర అనుమానితులుగా తిరుగుతున్న కోడుమూరు గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్,మేకల గిడ్డయ్య లను అదుపులోకి తీసుకొని విచారించగా 4,48,500 రూపాయలు,150 కిలో గ్రాముల రాగి రాయి,ఒక బజాజ్, బైకు ఎనిమిది స్పానర్లు ఒక కటింగ్ బ్లేడ్ లను స్వాధీనం చేసుకొని వారిని విచారిస్తున్నట్లు తెలిపారు.వీరి పట్టుకోవడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ చాంద్ భాషా అర్బన్ పోలీసులు రాము, నాగరాజు,సుధాకర్,సురేంద్ర,కార్తీక్ లను ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్లేట్లు గ్లాసులు పంపిణీ

**అక్కమ్మ ఆధ్వర్యంలో**



**పెబ్బేరు/వనపర్తి, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్) :**

పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రం 2వ వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో 6వ వార్డు కిష్టారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మండల విద్యాధికారి జయరాములు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్ పుష్పలత, కృష్ణయ్య గౌడ్ కంచరాముడు టీ రాముడు రాజు గౌడ్,వెంకటేశులు నేషరాముడు, సలీం,మైబు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**సింగిల్ విండో ద్వారా ఆన్లైన్లోనే అనుమతులు**
**బాణాసంచా నిషేధం**
**అవాంఛనీయ ఘటనలకు ఉత్సవకమిటీలదే బాధ్యత**
**డీఎస్పీ శ్రీనివాసులు**



**డోన్, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల్లో పందిళ్ళ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేశారు. సింగల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లోనే అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతినిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలకు అనుమతులు తీసుకుంటే అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని వివరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం గణేష్ ఉత్సవాల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సంయుక్తంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల్లో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఉత్సవకమిటీ విధిగా అనుమతులు తీసుకోవాలన్నారు. https://ganeshutsav.net ద్వారా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల్లో బాణాసంచా నిషేధిస్తున్నట్లు తెలిపారు. అనుమతి తీసుకోకుండా అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత కమిటీలే విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. టౌన్ సిఐ ఇంతియాజ్ భాష , ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు శ్రీ శ్రీ శ్రీ పక్కీరప్ప తాత 40 వ ఆరాధనోత్సవం

**విజయవంతం చేయాలని కోదండ రాముడుస్వామి పిలుపు**

**పత్తికొండ, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**




పత్తికొండ పట్టణంలో యశోద గార్డెన్ స్కూల్ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పక్కీరప్ప తాత 40వ ఆరాధనోత్సవాలను ఈరోజు నిర్వహిస్తున్నట్లు శిష్యుడు కోదండ రాముడుస్వామి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రతి యేటా పక్కీరప్ప తాత ఆరాధనోత్సవాలను నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందన్నారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 4 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి పూజా కార్యక్రమాలు,తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందన్నారు.మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం,2 గంటల నుంచి గ్రామోత్సవం ఉంటుందన్నారు. అలాగే నెల్లూరుకు చెందిన శ్రీహరి బృందంచే కట్టెల కోలన్న,భజన కార్యక్రమం ఉంటుందన్నారు.రాత్రి 9 గంటలకు తాత భక్తులచేత భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణానికి తాత భక్త బృందం ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.బిల్లేకల్‌కు చెందిన గిత్త ముద్దరంగన్న అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పక్కీరప్ప తాత కృపాకటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రణాళికాబద్ధంగా ఆహార పంపిణీ

**అధికారులు, మంత్రులతో సమీక్షిస్తూ ఆదేశాలు**
**లోకేశ్ ఎప్పటికప్పుడు పరిశీలన**

**అమరావతి,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**



ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు కుండపోతగా కురుస్తుండటంతో విజయవాడలోని బుడమేరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఏపీ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పర్యటించి వరద బాధితులకు ధైర్యం చెబుతున్నారు. మంత్రులు కూడా బాధితులకు అండగా నిలుస్తున్నారు. అయితే బాధితులకు అందుతున్న ఆహార పంపిణీపై మంత్రి నారా లోకేష్ సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద సహాయక చర్యలపై మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్‌లతో మంగళవారం మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వరద బాధితుల కోసం రాష్ట్రం నలుమూలల నుంచి ఆహారాన్ని దాతలు పంపుతున్నారని తెలిపారు. గీతం విద్యాసంస్థల చైర్మన్, విశాఖ ఎంపీ భరత్ 50వేల మందికి అలాగే ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో 25 వేల మందికి ఆహారం అందజేశారని వివరించారు. ద్వారకా తిరుమల వెంకన్న దేవస్థానం అధికారులు 5 వేల పులిహోర ప్యాకెట్లను అందజేశారని గుర్తుచేశారు. హెలీకాప్టర్ల ద్వారా 34 వరద ప్రభావిత ప్రాంతాల్లో 55 వేల కిలోల ఆహారం, వాటర్ బాటిల్స్ అందజేసినట్లు చెప్పారు. ప్రకాశం బ్యారేజి వరద వేగంగా తగ్గుముఖం పడుతోందని అధికారులు తెలిపారని అన్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద ప్రస్తుత నీటి ప్రవాహం 7,47,344 క్యూసెక్కులు ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## బైకు ఢీకొని కాలుకు తీవ్రగాయం

**పెబ్బేరు/ వనపర్తి, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్) :**



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంసుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మంగళవారం, రామాపురం గ్రామానికి చెందిన కురుమన్న అను టీవీఎస్ ఎక్సెల్ బండి, యూటర్న్ తీసుకుంటుండగా బైకు వచ్చి ఢీకొట్టగా అతని కాలుకు తీవ్ర గాయమైనది. ఘటన జరిగిన స్థలానికి స్థానికంగా ఉన్నవారు అంబులెన్స్ కు ఫోన్ చేసి హాస్పిటల్ కు తరలించడం జరిగింది. మిగతా వివరాలు తెలియరావాల్సుంది.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి**

**పత్తికొండ, సెప్టెంబర్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**



సెప్టెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోకాదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి తెలిపారు. మంగళవారం పత్తికొండ కోర్టు లోని మండల న్యాయ సేవాధికార కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.... దేశంలోని వివిధ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులను దృష్టిలో పెట్టుకొని భారత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) 1987 సంవత్సరంలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న కేసులను మరియు కోర్టులో వ్యాజ్యానికి ముందు దశలో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. చాలా రోజుల నుండి ఉన్న ఆస్తి తగాదాలు, ప్రొనోట్, చెక్ బౌన్స్ తో పాటు పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో చాలా కేసులు పరిష్కారానికి వచ్చాయని తెలిపారు. రాజీ అయ్యే క్రిమినల్ కేసులు కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. పత్తికొండ కోర్టులో దాదాపు రెండు వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రాజీమార్గమే....రాజ మార్గమని, కాక్షిదారులు లోక్‌అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్‌అదాలత్ గురించి పూర్తి సమాచారం కోసం కక్షిదారులు న్యాయవాదిలను లేదా పోలీస్ స్టేషన్ లో పోలీసులను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే నల్లారి

**చిత్తూరు,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ అన్నారు. మగళవారం పీలేరులో తెదేపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ ఆక్రమణల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద ప్రజలను ఆదుకోవడమే తెదేపా మొదటి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో పీలేరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । సెప్టెంబర్ । 4 । 2024


# బురదలోనే తిరుగుతూ.. జెసిబిపై చంద్రబాబు









### ప్రజలను ఓదారుస్తూ...సహాయక చర్యల పర్యవేక్షణ

**అమరావతి,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

నాలుగున్నర గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు విస్తృతంగా పర్యటిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు జేసీబీల ద్వారా బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. భవానీపురం నుంచి సితార సెంటర్, కబేళా సెంటర్, జక్కంపూడి, వాంబే కాలనీ, అంబాపురం, కండ్రిక, నున్నా ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. వరద బాధిత ప్రాంతాల్లో అందుతున్న సాయాన్ని పర్యవేక్షించి, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. దాదాపు 22 కి.మీ మేర జేసీబీపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణించారు. కష్టాల్లో ఉన్నవారిని వదిలేయలేదు.. నేనున్నానంటూ సిఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. వరదైనా.. బురదైనా తడపడలేదు. తన ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించి పోయారు. కాన్వాయ్‌ని సైతం పక్కన పెట్టేసి.. నేరుగా బురద నీటిలోకి దిగి మరీ ప్రజల వద్దకు వెళ్లారు. సీఎం అంటే ఇలా ఉండాలని నిరూపించారు చంద్రబాబు. భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పొంగిన వరదలకు విజయవాడ విలవిల్లాడిపోయింది. వరదల్లో చిక్కుకుని విజయవాడ సహా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూడు, గూడు, గుడ్డ.. సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. బాధిత ప్రజలు అధైర్య పడొద్దని ఆసరాగా నిలిచారు ముఖ్యమంత్రి చంద్రబాబు. కంటిమీద కునుకులేకుండా.. భోజనం కూడా చేయకుండా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. తానే స్వయంగా ముంపు ప్రాంతాల్లో కలియతిరుగుతూ వరద బాధితులకు భరోసా ఇస్తున్నారు. వరుసగా మూడోరోజు విజయవాడ పరిధిలో నాలుగు గంటలుగా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. కాన్వాయ్, ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పర్యటించారు సీఎం. నాలుగు గంటలుగా కాన్వాయ్ వదిలి జేసీబీపైనే వరద ప్రాంతాల్లో పర్యటించారు. వరద ప్రాంతాల్లో సీఎం జేసీబీపై వెళ్లడంతో వివిధ ప్రాంతాల్లో ఖాళీ కాన్వాయ్ తిరుగుతోంది. సితార సెంటర్ నుంచి ఇతర ప్రాంతాల మీదుగా బైపాస్‌కు వెళ్లింది కాన్వాయ్. ముఖ్యమంత్రిని ఎక్కించుకునేందుకు రామవరప్పాడు మీదుగా కాన్వాయ్ వెళ్లింది. వరద బాధితులకు సహాయం అందించేందుకు సీఎం చంద్రబాబు నిరంతరాయంగా శ్రమిస్తున్నారు. గత మూడు రోజుల నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వరద నీటిలోనే నడుచుకుంటూ బాధితుల వద్దకు వెళ్తున్నారు. వారిని పరామర్శించి అండగా ఉంటామని.. అధైర్యం పడొద్దని భరోసా ఇస్తున్నారు. ఇవాళ మధ్యాహ్నం భోజనం కూడా చేయకుండా వరద ప్రాంతాల్లోనే పర్యటిస్తున్నారు సీఎం చంద్రబాబు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ఆహారం అందుతుందా? లేదా? అని స్వయంగా చూస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. కాలనీల చివర్లో ఉన్న ఇళ్లకు ఆహారం అందడం లేదన్న అంశంపై సీఎం ఆరా తీశారు. జేసీబీపై స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి బాధితులు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి చేరుకుంటారో చెప్పకపోవడంతో పాయింట్ టు పాయింట్ ఛేంజ్ అవుతూ మారుతున్న సీఎం కాన్వాయ్.

## ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి

### రాష్ట్రానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచన

**హైదరాబాద్,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణేశ్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## ఆర్టీసీబస్సు, లారీ ఢీ ముగ్గురు దుర్మరణం

**జనగామ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామ శివారులోని మూలమలుపు వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, బస్సు ఢీకొన్న ఈ ప్రమాదంలో.. ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం టిక్యా తండాకు చెందిన హేమాని (65), అతని భార్య బుజ్జమ్మ (60) పాలకుర్తి మండలానికి చెందిన హసీమా (58)గా గుర్తించారు. ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పరిశీలించారు.

## వరదబాధితులకు పవన్ కళ్యాణ్ భారీ సాయం

### తనవంతుగా కోటి విరాళం ప్రకటించిన డిప్యూటి సిఎం

**అమరావతి,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వరద బాధితులకు భారీ విరాళం ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళం ఇవ్వనున్నట్టు తెలిపారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ మేరకు చెక్కు అందజేయనున్నట్టు వెల్లడించారు. విపత్తు నిర్వహణ కమిషన్ కార్యాలయం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ ముఖ్య

కార్యదర్శి సిసోడియా, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. 'ప్రస్తుతం వరద తగ్గుతోంది. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. గత ప్రభుత్వం తీరువల్లే ఈ ఇబ్బందులు. పెద్ద ప్రమాదం తప్పింది. సహాయం కోసం 112, 1070, 18004250101 ఫోన్ చేయండి. ప్రకృతి విపత్తు సమయంలో నిందల కంటే ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఏం చేయాలనేది మంత్రివర్గంలో చర్చిస్తాం. ప్రతి నగరానికి మాస్టర్ ప÷-లాన్ తయారు చేస్తాం. వరద నిర్వహణ కోసం బృహత్తు ప్రణాళిక తయారు చేస్తాం. వరద ప్రాంతంలో పర్యటించాలనుకున్నా. కానీ, నా వల్ల సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదని భావిస్తున్నా. నా పర్యటన సహాయ పడేలా ఉండాలే తప్ప అదనపు భారం కాకూడదు. వరద సమయంలో మా శాఖ క్షేత్రస్థాయిలో పనిచేస్తోంది. నేను రాలేదని నిందలు వేయాలని అంటారు తప్ప.. మరొకటి కాదు'అని పవన్ కల్యాణ్ అన్నారు.

## కొల్లేరుకు భారీగా వరదనీరు

**ఏలూరు,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):**

కొల్లేరుకు భారీగా వరద చేరుతుండటంతో లంక గ్రామాల ప్రజలు భయాందోళనలో ఉన్నారు. మండవల్లి మండలం పెద్ద ఎడ్లగాడి నుంచి పెనుమాక లంక వెళ్లే రహదారులు నీటమునిగాయి. దీంతో అటువైపు వెళ్లే రాకపోకలు నిలిచి పోయాయి. ఏలూరు, కైకలూరు, వెళ్లడానికి లంక గ్రామాల ప్రజలకు ఈ రహదారినే ఉపయోగించేవారు. జలదిగ్బంధంలో ఏలూరు రూరల్ మండలంలోని కోమటిలంక గ్రామం ఉంది. కోమటి లంక నుంచి కైకలూరు రావాలంటే బిక్కుబిక్కుమంటూ పడవ ప్రయాణం ఆధారంగా చేసుకుని ప్రజలు రావాల్సి ఉంటుంది. వరద పెరగడంతో కొల్లేరు లంక గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బురద రాజకీయాలు తగునా !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరదలు అతలాకుతలం చేశాయి. మరోమారు వాయుగండం పొంచివుందని వాతావరణశాఖ ప్రకటించింది. దీంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఖమ్మం, మహబూబాబాద్, విజయవాడ నగరాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. కనీవినీ ఎరుగని విపత్తు సంభవించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, వారి కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు అండగా ఉండివుంటే వారిపట్ల ఆదరణ పెరిగి ఉండేది. కనీసం దమ్మిడీ సాయం కూడా చేయకుండా విమర్శలు చేయడం దారుణం. అదేపనిగా ఇరు రాష్ట్రాల్లో అటు జగన్, వైకాపా, ఇటు డిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలు చేయం దుర్మార్గ రాజకీయాలకు పరాకాష్టగా చెప్పలి. బురద రాజకీయాల్లో ఆరితేరిన నేతలు అధికారం పోవడంతో ఎదుటి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం ఆనవాయితీగా మారింది. విమర్శించే ముందు గతానుభవాలను కూడా పరిశీలించకుండా అదేపనిగా బురదజల్లుతున్నారు. తాము చల్లే బురద వల్ల ప్రజలకు మేలు జరగదని తెలిసీ, రాజకీయం చేయాలనుకోవడం దుర్మార్గపు ఆలోచన తప్ప మరోటి కాదు. పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఏం జరిగిందో చూశాం. ఐదేళ్ల జగన్ పాలనలో ఏం జరిగిందో చూశాం. ఇలాంటి నేతలు, అవినీతిలో కూరుకుపోయిన వారు, గురివిందె సామెతలా నీతులు వల్లిస్తున్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించిన నేతలు రాజకీయాల్లో ఉండడం ఇంకా మన దౌర్భాగ్యం. ఇలాంటి వారిని గుర్తించి ప్రజలే దూరం పెట్టాలి. ఇకపోతే భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు కన్నీరు మిగిల్చాయి. తెలంగాణ,ఎపి వ్యాప్తంగా కురిసిన వర్షాలకు భారీ ఆస్తినష్టం జరిగినట్టు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది. ఈ సహాయ కార్యక్రమాలు కొలిక్కి వచ్చిన తర్వాత మిగతా వాటిపై దృష్టి పెట్టనున్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. రైల్వే ట్రాక్‌లను కూడా పునరుద్ధరించారు. కేసముద్ర మండలం తాళ్లపూసపల్లి, ఇంటికన్నె వద్ద దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను పునర్‌నిర్మించే పనులు విస్తృతంగా సాగుతున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామాపురం వద్ద దెబ్బతిన్న పాలేరు బ్రిడ్జిని రిపేర్ చేసి రాకపోకలకు అనుమతిచ్చారు. దీన్ని గంటల వ్యవధిలోనే పూర్తి చేశారు. అటు చంద్రబాబు నాయుడు ఆయన మంత్రులు, ఇటు రేవంత్ రెడ్డి ఆయన మంత్రులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం ఆరా తీస్తూ.. ఫోన్‌లో మాట్లాడుతూ కాలక్షేపం చేసింది. కేంద్రమంత్రులు ఉన్నా ఎక్కడా తిరగడం లేదు. ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇలాంటి రాజకీయాలు నడుస్తున్నందుకు ప్రజలుగా మనమంతా బాధపడాలి. ప్రభుత్వం ప్రాథమిక అంచనాల ప్రకారం తెలంగాణలో వర్షాలు, వరదల కారణంగా దాదాపు 20 మంది చనిపోయినట్టు గుర్తించింది. ఐదు వేల మందికిపైగా ప్రజలకు నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో ఉంటున్నట్టు లెక్కకట్టింది. ఇంకా పలు ప్రాంతాలు వరద నీటిలో ఉన్నందున ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరికొందర్ని ఈ పునరావాసాలకు తరలిచే అవకాశం లేకపోలేదని అధికారులు అంటున్నారు. అలాగే పంట నష్టం కూడా భారీగా జరిగినట్టు లెక్కగడుతున్నారు. ముంపు ప్రాంతాలను పరిశీలిస్తే దాదాపు ఆరువేల కోట్లు నష్టం వాటిల్లినట్టు అభిప్రాయపడుతున్నారు. ఏపీలో వర్షాలకు దాదాపుగా ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు ప్రాథమికంగా తేల్చారు. అధికారులు. క్షేత్రస్థాయి పర్యటన తర్వాత దీనిపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక ఇస్తారు. రాష్ట్రంలోని ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం ఉందని వీటిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నష్టం జరిగినట్టు గుర్తించారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాపై ఎఫెక్ట్ ఎక్కువగా ఉందంటున్నారు. ఈ వర్షాలకు సుమారు మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోనే ఎక్కువగా నష్టం వాటిల్లింది. ఈ జిల్లాల్లోల దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పైరు నీటిలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తర్వాత గోదావరి జిల్లాల్లో దాదాపు 30 వేలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. వర్షాల వల్ల ఎకరాకు 15వేల వరకు నష్టం వస్తుందని అధికారులు చెబుతు న్నారు. ఇలా పంటలు దెబ్బతిన్న వారిలో వరిరైతులతోపాటు పత్తి, మొక్కజొన్న, మినుము, పెసర రైతులు కూడా ఉన్నారు. వేల ఎకరాల్లో పత్తి నీట మునిగిందని చెబుతున్నారు. వర్షాల వల్ల పంట దెబ్బతినడమే కాకుండా చీడపీడలు కూడా చుట్టుముడతాయని అంటున్నారు. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. విజయవాడలోని కొన్ని ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. మూడు రోజులు అవుతున్నా ఇంకా ముంపు వారిని వీడటం లేదు. ప్రభుత్వం వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రస్తుతానికి పునరావాసం,బాధితులకు నిత్యవసరాలు అందివ్వడంలో బిజీగా ఉన్న ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనాలపై కూడా దృష్టి పెట్టింది. వరదలు ధాటికి దాదాపు 70 వేల మంది సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. మరో రెండు లక్షల మంది ముంపులోనే కాలం వెల్లదీస్తున్నారు. కృష్ణానదికి రికార్డు స్థాయిలో 11.40 లక్షల క్యూసెక్కుల వరద రావడంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. 40 ఏళ్లలో ఎప్పుడూ బుడమేరుకు ఈ స్థాయి వరద రాలేదని లెక్కలు చెబుతున్నాయి. మొత్తంగా ఇరు తెలుగు రాష్ట్రాలు చిగురటాకులా వణికిపోతున్నాయి. బాధితులను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలు ముదుండాలి. అప్పుడే వారు ప్రజా సేవకులుగా గుర్తించబడతారు.

# వరదల ధాటికి వేల ఎకరాల్లో పంటనష్టం





**నదులను తలపిస్తున్న పంటపొలాలు**
**పలు రూట్లలో ధ్వంసం అయిన రోడ్లు**
**క్షేత్రస్థాయి పర్యటనతో నష్టం అంచనాలు**
**ముందస్తుగా సహాయక చర్యల్లో అధికారులు**

వరంగల్/ఖమ్మం,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):

తుఫాన్ ప్రభావ వర్షా లకారణంగా ..కేవలం రెండు రోజుల వ్యవధిలోనే వేల ఎకరాల పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది. మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వానలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రోడ్లను నామరూపాల్లేకుండా చేశాయి. పంట పొలాలు నదులను తలపిస్తున్నాయి. భవనాల్లోని రెండో అంతస్తుల్లోకి నీరు వచ్చి చేరింది. చెరువులకు చాలా ప్రాంతాల్ల గండ్లు పడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విధ్వంసం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. బాధిత ప్రజలు కోలుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందాలు పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాల్లో ప్రధానమైంది పంట నష్టాలు. సమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగినట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మాత్రం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన నాలుగున్నర కోట్లపైగానే నిధులు కావాల్సి ఉంటుంది. వరద నష్టాల్లో ఇది ప్రధానమైంది. వరద నష్టాల్లో రెండో ప్రధానమైంది దెబ్బతిన్న భవనాలు. ఇప్పుడు చాలా మంది ప్రజల ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరికొన్ని నీట మునిగి దెబ్బతిన్నాయి. వాటిని గుర్తించి వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. ఇలా దెబ్బతిన్న భవనాల్లో ప్రభుత్వ భవనాలు కూడా ఉంటాయి. ఇవి మాత్రం నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత అంచనాకు రాగలమని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు దెబ్బ తిన్నాయి. దాదాపు దీని నష్టం రెండువేల కోట్లకుపైగానే ఉంటుందని, వంతెనలు మరో ఏడు వందల కోట్లు నష్టం జరిగి ఉంటుందని అంటున్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు 200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడు తున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లింది. ఎక్కడికక్కడ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు కూలిపోయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు కూడా నీట మునిగి పోయాయి. ఈ రిపేర్ల కోసం దాదాపు 150 కోట్లకుపైగానే నిధులు అవసరం అవుతాయి. వీటితోపాటు ఆసుపత్రుల్లో జరిగినష్టం, వీధిలైట్లు, డ్రైనేజీలు, ఇతర నష్టాలు దాదాపు 15 వందల కోట్లకుపైగానే ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు అధికారులు. ఓవరాల్‌గా చూసుకుంటే మాత్రం ఆరు వేల కోట్ల వరకు నష్టాన్ని ఇప్పటికి అంచనా వేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాతావరణ హెచ్చరికలతో అప్రమత్తమై ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ఆస్తి నష్టాన్ని మాత్రం తగ్గించలేకపోయామని అంటున్నారు. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కుమ్రంభీం జిల్లాలో తెలంగాణ- మహారాష్ట్ర నేషనల్?హైవే పెనుగంగా నది నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో కూడా చాలా ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వీటి పనులను కూడా యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

# వరదలతో పంటపొలాల మునక









**ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం**
**మూడున్నర లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న వరి పంట**
**ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం**

విజయవాడ,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):

ఏపీలో వర్షాలకు దాదాపుగా ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమికంగా తేల్చారు. క్షేత్రస్థాయి పర్యటన తర్వాత దీనిపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక ఇస్తారు. రాష్ట్రంలోని ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం ఉందని వీటిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నష్టం జరిగినట్టు గుర్తించారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాపై ప్రభావం ఎక్కువగా ఉందంటున్నారు. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. విజయవాడ లోని కొన్ని ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. మూడు రోజులు అవుతున్నా ఇంకా ముంపు వీడటం లేదు. ప్రభుత్వం వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రస్తుతానికి పునరావాసం, బాధితులకు నిత్యవసరాలు అందివ్వడంలో బిజీగా ఉన్న ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనాలపై కూడా దృష్టి పెట్టింది. ఈ వర్షాలకు సుమారు మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోనే ఎక్కువగా నష్టం వాటిల్లింది. ఈ జిల్లాల్లోల దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పైరు నీటిలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తర్వాత గోదావరి జిల్లాల్లో దాదాపు 30 వేలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. వర్షాల వల్ల ఎకరాకు 15వేల వరకు నష్టం వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇలా పంటలు దెబ్బతిన్న వారిలో వరిరైతులతోపాటు పత్తి, మొక్కజొన్న, మినుము, పెసర రైతులు కూడా ఉన్నారు. వేల ఎకరాల్లో పత్తి నీట మునిగిందని చెబుతు న్నారు. వర్షాల వల్ల పంట దెబ్బతినడమే కాకుండా చీడపీడలు కూడా చుట్టుముడతాయని అంటున్నారు. వరదల కారణంగా ఏపీలో 19 మంది మృతి చెందినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా ఇద్దరి ఆచూకీ తెలియడం లేదని పేర్కొంది. దాదాపు రెండు వేల కిలోమీటర్ల వరకు రహదారులు దెబ్బతిన్నట్టు అంచనా వేస్తోంది. ఇప్పటికే నీట మునిగిన ప్రజలు 176 పునరావాస కేంద్రాల్లో ఉంటున్నట్టు పేర్కొంది. వీళ్ల కోసం ప్రత్యేకంగా 171 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపింది. సహాయక చర్యల్లో 36 ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిరంతరం పని చేస్తున్నాయని వివరించింది. బాధితుల కోసం 3 లక్షల ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ రెడీగా ఉన్నట్టు ప్రకటించింది. వీటిని అందించేందుకు బోట్లు, డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయం తీసుకున్నట్టు తెలిపింది ప్రభుత్వం. ఇలా భారీగా వచ్చిన వరదల కారణంగా రహదారులు, ఇళ్లు, పంటలు, ఇతర మౌలిక వసతులుపూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రస్తుతానికి ఇంకా ప్రజలు ముంపు ప్రాంతాల్లో ఉన్నందున వారికి చేయాల్సిన సాయంపైనే ఎక్కువ ఫోకస్ పెడుతోంది. ఓవైపు బాధితులకు సాయం చేస్తూనే...మరోవైపు విద్యుత్ పునరుద్ధరణ పనులు, రహదారుల పునర్‌నిర్మాణం చేస్తోంది.

# అంతఃసౌందర్యమే ముఖ్యం! (ఆధ్యాత్మిక చింతన)

తిరుమల,సెప్టెంబర్3(పీపుల్స్ మోటివేషన్):

మనిషికి బాహ్య సౌందర్యం కన్నా..అంతఃసౌందర్యమే ముఖ్యం . అది లేకుండా బాహ్యంగా ఎంత అందంగా ఉన్నా రాణించలేరు. ఒకరోజు బుద్ధుడు కోసలరాజు ప్రసేనజిత్తు ఆస్థానంలో కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో ఎందరో భిక్షువులు, పండితులు, రాచకుటుంబీకులు, పౌరులు బుద్ధుని ధర్మ ప్రసంగం వినడానికి వచ్చారు. అప్పుడు ఒక జాలరి బంగారు రంగుతో తళతళ మెరుస్తూ కాంతులీనుతున్న ఒక చేపను తీసుకు వచ్చాడు. మహారాజా! ఇది అరుదుగా దొరికే బంగారు తీగ చేప. దీని గురించి వినడమే కాని, ఎప్పుడూ చూడలేదు.ఇన్నాళ్లకి మాకు చిక్కింది. దీన్ని మీకు కానుకగా సమర్పించడానికి తెచ్చారని అన్నాడు జాలరి. రాజు చేపను చూసి ఆశ్చర్యపోయాడు. సభికులు చూడాలనే తలపుతో ఒక బంగారు పళ్ళెంలో పెట్టించి సభముందుంచాడు. సభికులు దాని అందాన్ని, దాని రంగుని, మెరుపుని, ఆకారాన్ని గురించి గొప్పగా చెప్పుకోసాగారు. ఇంతలో చేప పెద్దగా నోరు తెరిచింది. అంతే..! దాని నోట్లోంచి గుప్పున దుర్వాసన వచ్చింది. సభికులందరూ 'ఛీ ఛీ' అంటూ ముక్కులు మూసుకున్నారు. అప్పుడు బుద్ధుడు? 'పాండిత్యం, జ్ఞానం, ప్రతిభాపాటవాలు, నైపుణ్యం మనకి బాహ్య అందాన్ని కలిగిస్తాయి. అవన్నీ ఈ చేపకు ఉన్న శరీరం రంగులాంటివే. ఇక మన మంచి నడవడిక, కుశల ధర్మాన్ని ఆచరించడం, మన శీల సంపద మనలో దుర్గంధాన్ని దూరం చేస్తాయి. పాండిత్యం ఉన్నా శీలగుణం లేని వారి అంతరంగం, హృదయం ఈ చేపలాగే దుర్వాసన కొడుతుందని అంటూ తన ప్రబోధాన్ని ప్రారంభించాడు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । సెప్టెంబర్ । 4 । 2024



# ఆడుతోంది మూడో టెస్ట్.. మూడేళ్ల లోటును పూడ్చేశాడు..

తొలి టెస్ట్ లో పాకిస్తాన్ స్వయంకృతాపధం వల్ల ఓడిపోవాల్సి వచ్చింది. అయితే రెండవ టెస్టు లోనూ అదే పరంపర కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ లో పాకిస్తాన్ బౌలర్ షాజాద్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. బంతితో మాయ చేసి బంగ్లా బ్యాటర్లను వచ్చిన వాళ్లను వచ్చినట్టే వెనక్కి పంపించాడు. ఫలితంగా 26 పరుగుల్లోపే బంగ్లాదేశ్ ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మరో జట్టు గనుక బౌలింగ్ చేసి ఉంటే కచ్చితంగా బంగ్లాదేశ్ 50 పరుగులకే ప్యాకప్ అయ్యేది. కానీ షాజాద్ లాగా మిగతా బౌలర్లు బౌలింగ్ చేయలేకపోవడంతో బంగ్లా జట్టు కోలుకుంది. ఫినిక్స్ పక్షి లాగా కొత్త శక్తిని సంతరించుకొని ఏకంగా పాకిస్తాన్ జట్టుకు సవాల్ విసిరే స్థాయికి ఎదిగింది. రెండవ టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో పాకిస్తాన్ 274 రన్స్ చేసింది. పాకిస్తాన్ కు దీటుగా సమాధానం చెప్పాల్సిన స్థితిలో బంగ్లాదేశ్ కేవలం 26 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. తీవ్రమైన ఇబ్బందుల్లో పడింది. అయితే బంగ్లాదేశ్ ఆస్థాయిలో వికెట్లు కోల్పోవడం వెనక ప్రధాన కారణం పాకిస్తాన్ యువ పేస్ బౌలర్ ఖుర్రం షాజాద్. బంగ్లాదేశ్ జట్టులోని ముగ్గురు కీలక ఆటగాళ్లను అతడు వెనక్కి పంపించాడు.. శాజాద్ అద్భుతమైన బౌలింగ్ వల్ల బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ శాంటో నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు.. షాద్ మాన్ ఇస్మాల్ పది పరుగులకే పెవిలియన్ చేరుకున్నాడు. షకీబ్ అల్ హసన్ కూడా షాజాద్ చేతికి చిక్కాడు. ఫలితంగా బంగ్లాదేశ్ 26 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో నాలుగు వికెట్లు షాజాద్ తీసినవే.. మెహదీ ని ఔట్ చేసి ఫైవ్ వికెట్ హాల్ లో చేరుకున్నాడు. షాజాద్ తన కెరియర్లో మూడవ టెస్ట్ మాత్రమే ఆడుతున్నాడు. తస్కిన్ ను వెనక్కి పంపడం ద్వారా తన ఆరు వికెట్ల ఘనతను పూర్తి చేశాడు. గత మూడు సంవత్సరాలుగా ఏ పాకిస్తాన్ పేస్ బౌలర్ కూడా సొంత దేశంలో టెస్ట్ లలో ఐదు వికెట్లు తీయలేదు. ఆ లోటును షాజాద్ భర్తీ చేశాడు. అంతేకాదు మూడు సంవత్సరాలలో ఈ ఘనతను సొంతం చేసుకున్న తొలి పాకిస్తాన్ బౌలర్ గా షాజాద్ అవతరించాడు.. 2021లో ఫిబ్రవరిలో పాకిస్తాన్ దక్షిణాఫ్రికా తో రావల్పిండి వేదికగా టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్ లలో షాజాద్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్లో పాకిస్తాన్ విజయం సాధించింది. ఆ తర్వాత ఇంతవరకు మరో టెస్ట్ విజయాన్ని అందుకోలేకపోయింది.




## నవారో సంచలనం.. యుఎస్ ఓపెన్‌లో కొకో గాఫ్ కథ ముగిసే!



యుఎస్ ఓపెన్ 2024 నుంచి టాప్ సీడెడ్ల నిష్క్రమణ కొనసాగుతూనే ఉంది. పురుషుల టైటిల్ ఫేవరెట్స్ నొవాక్ జకోవిచ్, కార్లోస్ అల్‌కరాజ్ ఇప్పటికే ఇంటిదారి పట్టగా..తాజాగా మహిళల డిఫెండింగ్ ఛాంపియన్ కొకో గాఫ్ కథ కూడా ముగిసింది. గాఫ్‌కు అమెరికాకే చెందిన 13వ సీడ్ ఎమ్మా నవారో ప్రీక్వార్టర్స్‌లో షాకిచ్చింది. నాలుగో రౌండ్లో 6-3, 4-6, 6-3తో గాఫ్‌ను నవారో ఓడించింది. 60 అనవసర తప్పిదాలు చేసిన గాఫ్ మూల్యం చెల్లించుకుంది. నవారోకు యుఎస్ ఓపెన్ క్వార్టర్స్ చేరడం ఇదే తొలిసారి.రెండో సీడ్ అరీనా సబలెంక (బెలారస్) క్వార్టర్స్‌లో ప్రవేశించింది. నాలుగో రౌండ్లో 6-2, 6-4తో మెర్టెన్స్ (బెల్జియం)ను సునాయాసంగా ఓడించింది. ఏడో సీడ్ జెంగ్ (చైనా) కూడా క్వార్టర్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రీక్వార్టర్స్‌లో 7-6 (7-2), 4-6, 6-2తో వెకిచ్ (క్రొయేషియా)ను మట్టికరిపించింది. ముచోవా (చెక్) 6-3, 6-3తో పావోలిని (ఇటలీ)పై, ఆరో సీడ్ పెగులా (అమెరికా) 6-4, 6-2తో ష్నైదర్ (రష్యా)పై గెలిచి క్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. ఫ్రాన్సిస్ తియోఫె (అమెరికా) యుఎస్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టాడు. నాలుగో రౌండ్లో 6-4, 7-6 (7-3), 2-6, 6-3తో అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)పై గెలిచాడు. జ్వెరెవ్ (జర్మనీ) 3-6, 6-1, 6-2, 6-2తో నకషిమ (అమెరికా)ను మట్టికరిపించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. దిమిత్రోవ్ (బల్గేరియా) 6-3, 7-6 (7-3), 1-6, 3-6, 6-3తో రుబ్లెవ్ (రష్యా)ను ఓడించాడు. ఫ్రిట్జ్ 3-6, 6-4, 6-3, 6-2తో రూడ్ (నార్వే)ను ఓడించాడు.

## సైనా నెహ్వాల్ సంచలన వ్యాఖ్యలు




సైనా నెహ్వాల్ కు ప్రస్తుతం 34 సంవత్సరాలు. ఆమె తన సహచర బ్యాడ్మింటన్ ఆటగాడు పారుపల్లి కశ్యప్ ను డిసెంబర్ 16, 2018 న వివాహం చేసుకుంది. పెళ్లి జరిగిన తర్వాత కూడా బ్యాడ్మింటన్ కొనసాగించింది. ఈలోగా సింధు వెలుగులోకి రావడంతో సైనా ఫేడ్ ఔట్ అయిపోయింది. ఈ దశలోనే ఆమెను కొన్ని వివాదాలు చుట్టుముట్టాయి. దీంతో ఆమె కోచ్ ను మార్చుకుంది. వేరే కోచ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుంది. కొద్దిరోజులు బెంగళూరులో ఉంది. ఇక ఇటీవల టీం ఇండియా స్టార్ బౌలర్ బుమ్రా పై సంచలన వ్యాఖ్యలు చేసింది..నేను షాట్లు సంధిస్తే బుమ్రా తట్టుకోగలడా అంటూ వ్యాఖ్యానించింది. ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఇది ఇలా ఉండగానే సైనా నెహ్వాల్ సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ ఏడాది చివర్లో తాను ఆటకు స్వస్తి పలుకుతానని ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా అభిమానులు షాక్ కు గురయ్యారు. " నేను చాలా రోజులుగా ఆర్థరైటిస్ తో బాధపడుతున్నాను. అందువల్లే ఆటకు వీడ్కోలు పండగ తప్పడం లేదని" సైనా నెహ్వాల్ వ్యాఖ్యానించింది. ఒలింపిక్ చరిత్రలో బ్యాడ్మింటన్లో భారతదేశానికి తొలి మెడల్ అందించిన ఘనత సైనా నెహ్వాల్ ది. 2012లో లండన్ లో జరిగిన ఒలింపిక్స్ లో ఆమె కాంస్యం దక్కించుకుంది. గతంలోనూ ఆమె వరల్డ్ నెంబర్వన్ ర్యాంకర్ గా కొనసాగింది. కామన్వెల్త్ 2010, 18 సీజన్లలో గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకుంది. కొంతకాలంగా ఆమె టోర్నీలకు దూరంగా ఉంటున్నది. గాయాల వల్లే ఆమె విరామం తీసుకుంది. సైనా నెహ్వాల్ ప్రస్తుతం తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతోంది. ఆర్థరైటిస్ కూడా ఆమెను ఇబ్బంది పెడుతోంది. ఇలాంటి స్థితిలో ఆమె రోజుకు 8 నుంచి 9 గంటలపాటు ప్రాక్టీస్ చేయడం అంత సులభం కాదు. అందువల్లే ఆటకు వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది.

## పారాలింపిక్స్‌లో భారత్ హవా..




ఆగస్ట్ 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరగనున్న 2024 పారిస్ పారాలింపిక్స్‌లో రికార్డు స్థాయిలో 84 మంది పారా అథ్లెట్లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ పారాలింపిక్స్‌లో 12 విభాగాల్లో భారత్ పోటీపడుతోంది. పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ హవా కొనసాగుతోంది. నేటివరకు 15 పతకాలు ఖాతాలో వేసుకున్న భారత్.. పట్టికలో 15వ స్థానంలో ఉంది. ఈ పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. నేడు షూటింగ్, షాట్‌పుట్, హైజంప్, జావెలిన్‌త్రో పోటీల్లో పారా అథ్లెట్లు పోటీ పడనున్నారు. 2020 టోక్యో పారాలింపిక్స్‌లో భారత్ అత్యధిక పతకాలను గెలుచుకుంది. ఐదు స్వర్ణాలు, ఎనిమిది రజతాలు, ఆరు కాంస్యాలతో సహా 19 పతకాలను భారత్ ఖాతాలో వేసుకుంది. పారిస్ పారాలింపిక్స్‌లో ఇప్పటికే 15 మెడల్స్ గెలిచి.. రికార్డు పతకాల దిశగా సాగుతోంది. ఈసారి పారా సైక్లింగ్, పారా రోయింగ్ సహా బ్లైండ్ జూడో క్రీడలలో సైతం భారతీయ పారా అథ్లెట్లు పాల్గొంటున్నారు. సోమవారం ప్రదర్శన చేసిన షట్లర్లు ఒకే రోజు నాలుగు పతకాలు అందించారు. డిస్కస్ త్రో, ఆర్చరీలో కూడా మెడల్స్ వచ్చాయి. పతక విజేతల పూర్తి జాబితాను ఓసారి చూద్దాం.

## ఎంఎస్ ధోనీ కంటే అతడే తెలివైన కెప్టెన్



వరల్డ్ మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, టీమిండియాకు అద్భుత విజయాలు అందించిన మాజీ సారథి విరాట్ కోహ్లీ కంటే.. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మనే బెస్ట్ అని వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంటున్నాడు. ముగ్గురిలో సారథిగా వ్యూహాత్మకంగా రోహిత్ వ్యవహరిస్తాడని యాష్ పేర్కొన్నాడు. హిట్‌మ్యాన్ జట్టు వాతావరణాన్ని ఎంతో తేలికగా ఉంచుతాడని, ఓ ఆటగాడికి 100 శాతం మద్దతు ఇస్తాడన్నాడు. గత రెండు దశాబ్దాలుగా ధోనీ, కోహ్లీ, రోహిత్‌లు భారత జట్టుకు సారథులుగా ఉన్నారు. ఈ ముగ్గురి కెప్టెన్సీలో అశ్విన్ ఆడాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆర్ అశ్విన్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో 2-3 విషయాలు అద్భుతం. హిట్‌మ్యాన్ సారథ్యంలో జట్టు వాతావరణం చాలా బాగుంటుంది. వ్యూహాత్మకంగా రోహిత్ ఎంతో బలవంతుడు. ఈ విషయంలో ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ కూడా బలవంతులే కానీ.. రోహిత్ కాస్త ముందుంటాడు. ఏదైనా పెద్ద మ్యాచ్ లేదా సిరీస్ ఉంటే.. ఎనలిటిక్స్ టీమ్, కోచ్‌లతో కలిసి రోహిత్ ప్రణాళికలు రూపొందిస్తాడు. బ్యాటర్ బలహీనత ఏంటి, బౌలర్‌కు ఏ ప్లాన్ వర్కౌట్ అవుతుందని చర్చిస్తాడు. అదే అతని బలం. ప్లేయర్లకు 100 శాతం మద్దతుగా ఉంటాడు. నా కెరీర్ మొత్తం ఈ ముగ్గురు కెప్టెన్సీలోనే ఆడాను' అని చెప్పాడు. ఆర్ అశ్విన్ ఇప్పటివరకు భారత్ తరఫున 100 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20లు ఆడాడు. 2010లో అరంగేట్రం చేసిన యాష్.. టెస్ట్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు. ఎంఎస్ ధోనీ 2007 నుంచి 2018 వరకు టీమిండియాకు నాయకత్వం వహించాడు. మూడు ఫార్మాట్లో కలిపి 332 మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించగా.. 178 మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించింది. 2013 నుంచి 2022 వరకు విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ 213 మ్యాచ్‌ల్లో 135 విజయాలు అందుకుంది. 2022లో పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మ భారత జట్టుకు 126 మ్యాచ్‌ల్లో 93 గెలిచింది.

## కపిల్ దేవ్‌ను టార్గెట్ చేసిన యువరాజ్ తండ్రి!




భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ తరచుగా తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటాడన్న విషయం తెలిసిందే. ఎప్పుడూ టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విరుచుకుపడే యోగరాజ్.. ఈసారి మహీతో పాటుగా భారత జట్టుకు మొదటి వన్డే ప్రపంచకప్ అందించిన కపిల్ దేవ్‌ను కూడా టార్గెట్ చేశాడు. బాగా ఆడుతున్న సమయంలో తనను కపిల్ భారత జట్టు నుంచి తప్పించారని యోగరాజ్ అన్నాడు. అందుకు శిక్షగా ఆయనపై ప్రపంచం ఉమ్మివేస్తుందని ఆరోజే చెప్పానని సంచనల వ్యాఖ్యలు చేశాడు. జీ స్విచ్‌కి ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో యోగరాజ్ సింగ్ మాట్లాడుతూ.. 'యోగరాజ్ సింగ్ ఏమిటో చూపించాలనుకుంటున్నా. నన్ను చాలా తక్కువగా చూశారు. చెడ్డ పనులు చేసిన వారిని ఈ సమాజం నెత్తిన పెట్టుకుంది. అలాంటి ఓ వ్యక్తిని మీరు ఆల్ టైమ్ దిగ్గజ కెప్టెన్ అంటున్నారు. 1981లో నేను బాగా ఆడినా.. మిస్టర్ కపిల్ దేవ్ పక్కనపెట్టాడు. ఇందుకు శిక్షగా నీపై ప్రపంచం ఉమ్మివేస్తుందని ఆరోజే ఆయనకు చెప్పాను. ఈ రోజు యువరాజ్ సింగ్ వద్ద 13 ట్రోఫీలు ఉన్నాయి, నీవద్ద ప్రపంచకప్ ఒక్కటే ఉంది' అని అన్నాడు. క్రికెట్ దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన యోగ్‌రాజ్ సింగ్‌పై క్రికెట్ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. భారత జట్టుకు ఐసీసీ ట్రోఫీలు అందించిన వారిపై అలా ఎలా మాట్లాడుతావని మండిపడుతున్నారు. యోగ్‌రాజ్ భారత జట్టుకు ఆడిన విషయం తెలిసిందే. యోగరాజ్ 1980-81 మధ్య భారతదేశం తరఫున ఒక టెస్టు, ఆరు వన్డేలు ఆడాడు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మహిళలకు ఇది చీకటి కాలం

చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే

ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను. 'లైగర్' స్క్రిప్ట్ చదివిన తర్వాత కొన్ని మార్పులు చెప్పాను. మరికొన్ని సన్నివేశాలు మార్చాలని సూచించాను. ఆ చిత్రబృందం నా సలహాలను పాటించింది. ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలా అందరూ చెప్పగలగాలి' అని వివరించారు.



# అందాల ఆరబోతలో మాళవిక

మాళవికా మోహనన్ ప్రస్తుతం సౌత్ ఇండియాలో వరుస భారీ సినిమాలతో దూసుకెళుతోంది. 2013లో తన మొదటి సినిమానే దుల్కర్ సల్మాన్ వంటి స్టార్‌తో నటించి వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్ పేట, విజయ్ మాస్టర్, ధనుష్ మారన్ వంటి పెద్ద సినిమాలతో అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల వచ్చిన విక్రమ్ తంగలాన్ సినిమాలో ఆరతిగా నటించి విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ దాదాపు 7 సంవత్సరాల తర్వాత యుద్ర అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. గల్లీబాయ్, గెహరియాన్ వంటి సినిమాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు సిద్దార్థ్ చతుర్వేది హీరోగా తెరకెక్కిన యుద్ర చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. సుమారు మూడేండ్ల క్రితం ప్రారంభించిన ఈ చిత్రం ఎట్టకేలకు అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ ట్రైలర్‌ను, సాతియా అంటూ సాగే ఓ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మాములుగానే బట్టల విషయంలో చాలా పొదుపును పాటిస్తూ.. అంతకుమించి అనేలా అందాలను ఆరబోసే ఈ సొగసరి ఈ యుద్ర మూవీలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతోంది. అంతేకాదు ఇంటిమేట్ సన్నివేశాలలోనూ శృతిమించి నటించింది. ఈక్రమంలో తాజాగా విడుదల చేసిన సాతియా అంటూ సాగే వీడియో సాంగ్‌లో అమ్మడి గ్లామర్, అందాలు, ముద్దు సీన్లు చూసి ఆమె అభిమానులు, సినీ లవర్స్ షాక్ అవుతున్నారు. గతంలో ఏ మూవీలోనూ మాళవికను ఇంత ఘాటుగా చూసిందిలేదని, మరి ఇంతలా రెచ్చి పోయిందేంటని కామెంట్లు చేస్తున్నారు. ఆ క్లిప్పులను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చూసి ఎంజాయ్ చేయండి మరి.




# రాజమౌళి స్ఫూర్తితో గోట్ సినిమా నిర్మాణం


గోట్' చిత్రంలో దళపతి విజయ్‌ను కొత్తగా చూపించబోతున్నాం. భారీ తారాగణం ఉన్నా ఏడాదిలో చిత్రీకరణ పూర్తి చేశాం. దీనికి స్ఫూర్తి రాజమౌళి గారే. నేను ఆయనకు పెద్ద అభిమానిని. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేయడం గౌరవంగా భావిస్తున్నాను' అని దర్శకుడు వెంకట్ ప్రభు చెప్పారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు ప్రశాంత్ మాట్లాడుతూ 'ఇదొక అద్భుతమైన చిత్రం. ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఇంతమంది స్టార్స్‌తో ఒక సినిమా తీయడం మామూలు విషయం కాదు. వెంకట్ ప్రభు చాలా కష్టపడ్డారు. యువన్ మ్యూజిక్ ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ' అన్నారు. నిర్మాత అర్చనా కల్పాతి మాట్లాడుతూ 'ది గోట్' చిత్రం గొప్ప విజయాన్ని సాధిస్తుదనే నమ్మకం ఉంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలసి పనిచేయడం ఆనందంగా ఉంది. చాలా ఎక్కువ థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. సినిమాను ఎంజాయ్ చేయండి' అని ప్రేక్షకులను కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'నా కెరీర్ ప్రారంభంలోనే ఈ చిత్రంతో చాలా గొప్ప నటీనటులతో పనిచేసే అవకాశం దక్కింది. విజయ్ గారు చాలా కూల్‌గా ఉంటారు. ఆయనతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి' అన్నారు. విజయ్, వెంకట్ ప్రభుతో కలసి పనిచేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది అని లైలా చెప్పారు. చాలా రోజుల తర్వాత నా సినిమా వస్తోంది, మిమ్మల్ని అలరిస్తుంది అని స్నేహ అన్నారు.



# నటన కోసం ఎలాంటి సాహసమైనా చేస్తా

ఐ చిత్రంలో గుడ్డివాడి పాత్ర కోసం అలాగే చేశా
నటుడు విక్రమ్ వెల్లడి

కథ, అందులోని పాత్ర కోసం తమని తాము మార్చుకునే, నటుల్లో విక్రమ్ ఒకరు. అంతేకాదు, కమర్షియల్ కథల కన్నా ప్రయోగాత్మక చిత్రాలకే ఆయన పెద్ద పీట వేస్తారు.అందుకే 'పితామగన్', 'కాశీ', 'అపరిచితుడు',ఐ'వంటి వైవిధ్య చిత్రాలు వచ్చాయి. ఇటీవల 'తంగలాన్'తో మరోసారి తన నట విశ్వరూపాన్ని నిరూపించారు. తాజాగా ఓ ఆంగ్ల మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.2001లో వినయన్ దర్శకత్వంలో వచ్చిన 'కాశీ' మూవీ విక్రమ్‌కు మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో ఆయన అంధుడిగా నటించారు. ఉత్తమ నటుడిగానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. పాత్ర కోసం విపరీతమైన శారీరక మార్పులకు ప్రయత్నించడం వల్ల కొన్ని సమయాల్లో భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ మూవీ షూటింగ్ రోజులను గుర్తు చేసుకుంటూ 'సినిమాల్లో పాత్రకు అవసరమైనట్లు మారడం, నటించడమంటే నాకు ఇష్టం. ఇతరులతో పోలిస్తే, ఏదైనా ప్రత్యేకంగా చేయాలి. అది అందరూ చేసినట్లు ఉండకూడదు. నేను మందు తాగను, సిగరెట్ కాల్చను. కానీ, సినిమా పట్ల నాకున్న అభిరుచి నాకు విషంలాంటిది. నేను బాగా నటించాలని అనుకున్నప్పుడు అది మరింత ఎక్కువ విషంగా మారుతుంది. నేను 'కాశీ' (తెలుగులో శ్రీను, వాసంతి, లక్ష్మి) అనే మూవీ చేశా. అందులో నటించిన తర్వాత రెండు, మూడు నెలల పాటు నా కంటి చూపు మందగించింది. సరిగా చూడలేకపోయేవాడిని. ఎందుకంటే ఆ మూవీలో అంధుడిగా కనిపించడానికి కళ్లు పైకెత్తి చూడాల్సి వచ్చేది. ఆ ప్రభావం నా కంటి చూపుపై పడింది. మెల్లకన్ను వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు' అంటూ కాశీ మూవీ పూర్తయిన తర్వాత తనకెదురైన పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే భారీ అంచనాలతో విడుదలైన మూవీ 'ఐ' . శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం కోసం విక్రమ్ పెద్ద రిస్క్ చేశారట. దాని ఫలితంగా మరిన్ని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, తృటిలో తప్పించుకున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తంగలాన్'. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగానో శ్రమించారు. మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఆగస్టు 15న ఇది విడుదలై దక్షిణాదిలో మంచి సక్సెస్ అందుకుంది. ఆగస్టు 30న హిందీలో ఈ సినిమా విడుదలైంది. ఇప్పటివరకూ ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూలుచేసింది.



# ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం




బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత మరింత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు భారీ విజయాన్ని అందించాయి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com